స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 106 | గురువారం, 3 సెప్టెంబర్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 106 | THURSDAY, SEPTEMBER 3, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు

- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్‌పై బీజేపీ ఫైర్..!
- సెప్టెంబర్ 17ను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

2





# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో రక్షణఎక్స్‌పో ప్రారంభించాలని వినతి
- దేవరకద్ర డిఆర్‌డిఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి
- ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు మరో 750 ఎకరాలు ఇచ్చేందుకు సిద్ధమని రాజ్‌నాథ్ వెల్లడి

న్యూఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో-2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశర చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం మిగతా 2లో..

## విమానాశ్రయాల పనుల్లో వేగం పెంచండి

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో సిఎం రేవంత్ భేటీ
- మామునూరు ఎయిర్‌పోర్టు టెండర్లను రెండు వారాల్లో పిలుస్తాం
- డిసెంబర్ నాటికి శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ హామీ

2 లో..

# గలగలా గోదారి!

- ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు విడుదల
- పాయకరావుపేటలో నీరు వదిలిన సీఎం
- హారతిపట్టి సాష్టాంగ నమస్కారం
- గోదావరి, కృష్ణా సహా రాష్ట్రంలోని నదులన్నీ అనుసంధానిస్తాం
- వచ్చే ఏడాదికి అప్పన్న పాదాల చెంతకు
- ఆపై అరసవల్లి సూర్యనారాయణుడి వద్దకు తీసుకెళ్లి వంశధారతో అనుసంధానిస్తా
- ఎడమ కాలువకు రూ.4,192కోట్లు ఖర్చు
- 4 లక్షల ఎకరాలకు సాగునీరు.. 9 లక్షల మందికి తాగునీరు
- విశాఖ పరిశ్రమలకు 23 టీఎంసీలిస్తాం
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి సంధానిస్తాం మరో రూ.3,200 కోట్లతో 12 ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
- సింహాచలం, అరసవల్లికి నీటిని తరలిస్తాం
- ఉత్తరాంధ్రను ఉన్నతాంధ్రగా తీర్చిదిద్దడమే అంతిమ లక్ష్యం
- అనకాపల్లిబహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అనకాపల్లి/పాయకరావుపేట, సెప్టెంబరు 2 (వార్త వేదిక సూర్య):

గోదారమ్మ, కృష్ణమ్మ సహా రాష్ట్రంలోని నదులన్నిటినీ అనుసంధానించి తెలుగు తల్లికి జలహారతి ఇస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ పవిత్ర లక్ష్యాన్ని సాధించి ప్రతి ఎకరాకూ నీళ్లిస్తామని చెప్పారు. అందులో భాగంగానే నిన్న కృష్ణమ్మను తరలించి (వెలిగొండ) కరువు పీడిత మార్కాపురం ప్రాంతానికి నీళ్లిచ్చామని.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటిని తెచ్చామని చెప్పారు. బుధవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పీ ఎల్ పురం గ్రామంలోని క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఆయన విడుదల చేశారు. అనంతరం పూజలు చేసి, జలహారతి ఇచ్చారు. గోదారమ్మకు సాష్టాంగ ప్రణామం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్ర గీతంలో శంకరంబాడి సుందరాచారి చెప్పినట్లు.. 'గల గలా గోదారి కదిలి పోతుంటేను.. బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను.. బంగారు పంటలే పండుతాయి' అనే పాటను నిజం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని మిగతా 2లో..





## రిటైర్డ్ ఎయిర్‌మార్షల్‌కు అయోధ్య పగ్గాలు

- సీఈవోగా జితేంద్రమిశ్రా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో కీలక సేవలు
- సీఈవో పోస్టుకు 5,585 మంది మేధావుల పోటీ
- ఇంటర్వ్యూలకు ముగ్గురు ఎంపిక.. మిశ్రాకు చాన్స్

2 లో..

## నాపై చర్యలు తీసుకునే ముందు

# రేవంత్ సంగతి చూడండి

- ముందుగా ముఖ్యమంత్రికే షోకాజ్ నోటీసులు ఇవ్వాలి
- అభ్యర్థులను ప్రకటిస్తూ పదేళ్ళు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు?
- రెడ్లకో న్యాయం.. బీసీలకో న్యాయమా?
- నేను తప్పు చేయలేదు.. నా కుమార్తె మాటలతో నాకు సంబంధం లేదు
- కాంగ్రెస్ అధిష్ఠానంతో కొండా సురేఖ భేటీ
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మం త్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు. ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె విడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎం అని తనే చెప్పుకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అంతా సద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్థం ఏటంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది. ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందే మోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై మిగతా 2లో..



## నేనుండగా కాంగ్రెస్‌ను ఎవరూ

# కబ్జా చేయలేరు

- మా ఇంటికే వచ్చి మమ్మల్నే గెంటేస్తామంటే ఊరుకోం
- రాష్ట్రంలో మళ్లీ వైఎస్ రాజశేఖరరెడ్డి యుగం వస్తుంది
- అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటా
- సీఎం అయ్యే సమయం వస్తే బ్రహ్మదేవుడూ ఆపలేడు
- నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు

నల్లగొండ, సెప్టెంబరు 2 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ బలోపేతానికి ఇతర పార్టీల నాయకులను ఆహ్వానించామని, కానీ తమ ఇంటికే వచ్చి తమనే గెంటేస్తామంటే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హెచ్చరించారు. తనలో అణువణువు కాంగ్రెస్ రక్తమే ఉందని, తాను ఉన్నంత వరకూ కాంగ్రెస్‌ను ఎవరూ కబ్జా చేయలేరని స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా నిఖార్సైన నాయకుడిగా ఉంటూనే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని, నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగొద్దని కోరే సందర్భంలోనే తాను తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నానని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి మిగతా 2లో..



## కష్టాలను తీర్చడానికే

# నిరంతరం కృషి

- రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్న అభివృద్ధి వైపుకు
- అప్పుల భారం ఉన్నప్పటికీ ముందుకు వెళుతున్నాం
- వెయ్యి రోజుల పాలన మంత్రి పొంగులేటి



హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆరఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆరఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆరఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు మిగతా 2లో..

# ఎటు చూసినా విధ్వంసం, వికృతం



- కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం
- జలద్రోహం చేస్తున్న జలగల పాలన
- అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో
- భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీషన్లు
- వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు
- రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే..
- కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్
- సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహ క అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆరఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కవిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల విద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను మిగతా 2లో..

## ఎటు చూసినా విధ్వంసం, వికృతం

(మొదటి పేజీ తరువాయి)

కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం విద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హావి ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏవి లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎసఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎసఏ నోరు తెరువదు. జీఆరఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదా రుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లుకు విటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నర కోట్ల అప్పు చేశారు. రియల్ ఎస్టేట్ కుప్ప కూలింది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్నది అచ్చ కాంగ్రెస్ కాదు, పచ్చ కాంగ్రెస్ కాదు, లుచ్చ కాంగ్రెస్ అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అసలైన కాంగ్రెస్ లేదని తెలంగాణ సమాజాం అనుకుంటుందన్నారు. మొదటి నుంచి వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి అందలం ఎక్కించార న్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని విస్మరించారన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హావిలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించారు.

## పార్టీలో అభిప్రాయభేదాలు సహజమే: రేవూరి

హైదరాబాద్,సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ అనేది ఒక విలక్షణమైన జాతీయ పార్టీ అని, పార్టీలో అభిప్రాయభేదాలు, అంతర్గత కొట్లాటలు ఉండటం సహజమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఒకరికొకరి మధ్య విభిన్నమైన అభిప్రాయాలు ఉంటాయన్నారు. చర్చలు ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయని, అయితే ఆ చర్చలు లేదా వివాదాలు పరిమితులు దాటితే మాత్రం పార్టీ అధిష్ఠానం కచ్చితంగా జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తుచేశారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్లను కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే పరిమితం చేయకుండా, అర్హులైన నిరుపేదలందరికీ పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సంక్షేమ పాలన అందించారంటూ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామి రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. హైదరా బాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో ' 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదు రుచూస్తోందన్నారు. రక్షణ ఎక్స్‌పో'2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. ఎయిర్ షో నిర్వహణకు అవసర మైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భార త వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకి రణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ఈ ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని ఆయనను కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించా లన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పా టు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కోరారు. హెచఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రక్షణ శాఖ మొత్తం1,500 ఎకరాలు కోరిందని.. మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రక్షణ శాఖ మంత్రికి రేవంత్‌రెడ్డి వివరించారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామ మాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాలకు ఈ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం.అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు

## విమానాశ్రయాల పనుల్లో వేగం పెంచండి

న్యూఢిల్లీ: తెలంగాణలో ఆదిలాబాద్, మామనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణ ను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు. ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. టెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

(మొదటి పేజీ తరువాయి)

అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు. సాధ్యమైనంత త్వ రగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈరోజే కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం విడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు. కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేకు చెప్పినట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు: రాంచందర్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్, బీఆరఎస్, మజ్లిస్ మూడు పార్టీలు కలిసి హైదరాబాద్, తెలంగాణ అస్తిత్వాన్ని, నిజాం వ్యతిరేక పోరాట చరిత్రను తుడిచివేసే ప్రయత్నం చేస్తున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు పోరాట చరిత్రను వివరిస్తూనే ఉంటామని.. తాము అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 గొప్పతనాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని ప్రకటించారు. హనుమకొండ జిల్లా పరకాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరకాలలోని అమరధామం వద్ద రామచందర్ రావు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల ప్రారంభంలో పరకాల అమరధామం వద్ద నివాళులర్పించే అవకాశం రావడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. 1947లో ఇదే రోజున ఇదే ప్రాంతంలో దక్షిణాది జలియన్ వాలా బాగ్ గా చెప్పుకునే ఘటన చోటుచేసుకుందని రామచందర్ రావు పేర్కొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు గ్రామస్తులు సమావేశమైన సమయంలో రజాకారులు, నిజాం పోలీసులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. ఈ ఘటనలో 22 మంది మరణించగా, పలువురు గాయపడ్డారని తెలిపారు. తెలంగాణ పోరాట చరిత్రలో కీలకమైన ఈ ఘటనను కొన్ని రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా విస్మరించాయని ఆయన ఆరోపించారు. అమరవీరుల త్యాగాలను చరిత్ర నుంచి ఎవరూ చెరిపివేయలేరని రామచందర్ రావు అన్నారు. త్రివర్ణ పతాకం కోసం వారు ప్రదర్శించిన ధైర్యం, చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటానికి ప్రేరణ ఇచ్చిన వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపరుస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 17న తెలంగాణలోని ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత, ప్రజలు వందేమాతరం గీతాన్ని ఆలపించాలని పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని రామచందర్ రావు ప్రశ్నించారు. మజ్లిస్ పార్టీకి భయపడే కారణంగానే ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. ఇది కేవలం ఒక రాజకీయ అంశం కాదని.. తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో పాటు, తెలంగాణ పోరాట చరిత్రకు సంబంధించిన అంశాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని స్పష్టం చేశారు.

# గలగలా గోదారి!

(మొదటి పేజీ తరువాయి)

ఆయన చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులంటే ఆధునిక దేవాలయాలని నమ్ముతానన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని గడిచిన ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్‌తో కలిసి తాను ప్రజల వద్దకు వచ్చానని.. మీరంతా నిండు మనసుతో ఆశీర్వదించారని.. ఆ దీవెన ఫలితంగానే నేడు అనకాపల్లికి గోదారమ్మ వచ్చిందని చెప్పారు. 'ఉత్తరాంధ్ర గడపలో అడుగుపెట్టిన గోదావరికి ప్రణమిల్లుతున్నాం. మీరంతా కూడా నమస్కరించి స్వాగతం పలకాలి' అని సీఎం భావోద్వేగంతో ప్రజలకు పిలుపిచ్చారు. నిన్న వెలిగొండ ప్రాజెక్టుతో కృష్ణమ్మను కరువు పీడిత మార్కాపురం ప్రాంతానికి తీసుకెళ్లామన్నారు. శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి మార్కాపురం చెన్నకేశవుడి చెంతకు కృష్ణమ్మ దిశ మార్చుకుని నల్లమల కొండలను చీల్చుకుని వచ్చిందని తెలిపారు. గోదావరి నది మూడు పాయలై (గౌతమి, వశిష్ఠ, వైనతేయ) సముద్రంలో సంగమిస్తుంటే.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి తరలివచ్చిందన్నారు. తాను హెలికాప్టర్‌లో వస్తూ చూశానని, అద్భుతమైన పనితీ రుకు నిదర్శనంగా కాలువలు కనిపిస్తున్నాయని తెలిపారు. తూర్పు కనుమలు, అడవులు, వాగులు, నదులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్యదేవుడి ఆశీస్సులతో గోదావరి ఇక్కడకు వచ్చింద న్నారు. ఇక్కడి నుంచి వచ్చే ఏడాదికి సింహాద్రి అప్పన్న చెంతకు తీసుకెళ్తామని.. భవిష్యత్‌లో అరస విల్లి సూర్యనారాయణుడి వద్దకు తరలించి వంశధా రకు అనుసంధానిస్తామని స్పష్టంచేశారు. కృష్ణా గోదావరి నదులను ఉపయోగించుకుని ప్రజలకు మంచి చేయాలన్నదే తన జీవితాశయమన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే.. తొలుత ఉండవల్లి నుం చి పాయకరావుపేట హెలిప్యాడ్‌కు సీఎం చేరుకు న్నారు. అక్కడి నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ఓపెన్ టాప్ జీపులో పోలవరం ఎడమ కాలువ వద్దకు చేరుకున్నారు. అనంతరం గోదావరి జలాల విడుదలకు సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంత్రి నిమ్మల, రైతులు కలిసి నీటిని విడుదల చేయగా.. ముఖ్యమంత్రి కాలువలోకి దిగి కొబ్బరికాయ కొట్టి, గోదారమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. జలహారతి ఇచ్చారు. గట్టుపైకి వచ్చి గోదారమ్మకు సాష్టాంగ నమస్కారం చేశారు. 4.10కి రైతు ఎం.రుత్తయ్యతో కలిసి రెగ్యులేటర్ స్విచాన్ చేసి గోదావరి జలాలను అనకాపల్లి జిల్లాకు విడుదల చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టుపై దృష్టిసారించాం. అయితే 7మండలాలు తెలంగాణలో ఉండిపోవడంతో ప్రాజెక్టు ముం దుకు కదిలే పరిస్థితి లేదు. పోలవరం కలగానే మిలిలిపోతుందన్న ఆలోచనతో.. ప్రమాణ స్వీకారానికి ముందు ఆ 7మండలాలూ ఏపీకి ఇవ్వాలని ప్రధానిని కోరాం. అవి ఇస్తే నే సీఎంగా ప్రమాణం చేస్తానని, లేదంటే చేయనని చెప్పా ను. ఆయన కూడా దీనిని సీరియస్‌గా తీసుకుని ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తెచ్చి ఆ మండలాలను ఏపీలో కలిపారు. తర్వాత పార్లమెంటుతో ఆమోదింపజేశారు. ఏడు మండలాలను ఏపీలో కలిపేలా నిర్ణయం తీసుకోకపోయి ఉంటే పోలవరం సాకారమయ్యేది కాదు. ఇందుకు సహకరించిన ప్రధానికి మనఃపూర్వక ధన్యవాదాలు.

## పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరు

ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వ పరిశీలన
జలహారతి ఇచ్చి నీరు విడుదల చేసిన చంద్రబాబు

అనకాపల్లి,సెప్టెంబర్ 2(వార్త వేదిక సూర్య):

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేటలో పర్యటించారు. ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వను పరిశీలించి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేసి జలహారతి ఇచ్చారు. ముఖ్యమంత్రికి సంప్రదాయ కోలాటంతో స్వాగతం పలికారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు నీరు ఇస్తున్నందుకు సూచికగా పాయకరావుపేట వద్ద శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శిలాఫలకం వద్ద సీఎం చంద్రబాబు ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎడమ కాలువ నుంచి అనకాపల్లి జిల్లా వరకూ వచ్చిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ కాలువ క్రాస్ రెగ్యులేటర్ నుంచి గోదావరి జలాలను ఉత్తరాంధ్ర జిల్లాలకు విడుదల చేశారు. ఎడమ కాల్వ ద్వారా వదిలే నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళిక రచించింది.

## నేనుండగా కాంగ్రెస్‌ను ఎవరూ కబ్జా చేయలేరు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంలలో బుధవారం విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీమాంధ్ర పాలకుల చెప్పుచేతుల్లోనే ప్రభుత్వం నడవకూడదని, కొందరు మీడియా సంస్థల అధిపతులు చెబితే ప్రభుత్వం పని చేయకూడదనేదే తన ఆలోచన అన్నారు. నిజాయితీగా పాలించి ప్రజలకు న్యాయం చేయాలని తాను కోరుకుంటున్నానన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు వేరేలా ఉన్నాయని, ఆ విషయంలోనే తాను అప్పుడప్పుడు సీరియస్ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందే తప్ప వ్యక్తిగతంగా ఎవరినీ విమర్శించలేదన్నారు. రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్‌ను కలిసి ఈ విషయాలు చెప్పానని, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తున్నానని పేర్కొన్నారు. తాను చెబుతున్న విషయాలను అధిష్ఠానం పరిశీలించి కష్టాలు పడే కార్యకర్తలను కాపాడుతుందనే నమ్మకం ఉందని అన్నారు. రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి యుగం మళ్లీ వస్తుందని రాజగోపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్ లాంటి నేత మరొకరు లేరని, తాము రాజశేఖరరెడ్డి శిష్యులమని కోమటిరెడ్డి సోదరులం గర్వంగా చెప్పుకుంటామన్నారు. ఈ సందర్భంగా కొందరు కార్యకర్తలు సీఎం.. సీఎం అని నినాదాలు చేస్తుండగా.. ఆ టైమ్ వస్తే బ్రహ్మదేవుడు కూడా ఆపలేడని వ్యాఖ్యానించారు.

## రిటైర్డ్ ఎయిర్‌మార్షల్‌కు అయోధ్య పగ్గాలు

అయోధ్య: అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్టర్న్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల విదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

### ఆర్మీ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ..

## రంగంలోకి దిగిన మిలిటరీ ఇంటెలిజెన్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

సికింద్రాబాద్ బొల్లారం ప్రాంతంలోని 20 మద్రాస్ ఆర్మీ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఆర్మీ అంతర్గత విచారణతో పాటు హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. తాజాగా కేంద్ర మిలటరీ ఇంటెలిజెన్స్ కూడా రంగంలోకి దిగింది. ఆయుధాల చోరీ వెనుక బయటి వ్యక్తులతో పాటు లోపలి వ్యక్తుల ప్రమేయం ఉందా అనే కోణంలో విచారణ సాగుతోంది. ఆగస్టు 30 రాత్రి నుంచి 31వ తేదీ తెల్లవారుజాము మధ్య చోరీ జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆర్మరీలోని ఆయుధాల పె'టటెల తాళాలు పగులగొట్టి ఒక ఇన్సాస్ రైఫిల్, నాలుగు ఏకే'47లు, ఆరు పిస్టళ్లు సహా మొత్తం 12 ఆయుధాలను అపహరించినట్లు సమాచారం. వీటితో పాటు 21 మ్యాగజైన్లు, 1,912 రౌండ్ల తూటాలు, నైట్ విజన్ బైనాక్యులర్ కూడా చోరీకి గురైనట్లు తెలుస్తోంది. కట్టుదిట్ట మైన భద్రత ఉండే సైనిక స్థావరంలోకి ప్రవేశించి ఆయుధాగారాన్ని గుర్తించడం, తాళాలు పగులగొట్టి ఇంత పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తరలించడం సాధారణ దొంగలకు సాధ్యం కాదని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఇది 'ఇంటి దొంగల' పనే అయి ఉండొచ్చన్న కోణంలో మల్కాజిగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సెక్యూరిటీ ఎ'లాన్, ఆయుధాల నిల్వ ప్రాంతాలపై అవగాహన ఉన్న వ్యక్తుల సహకారం ఉందా అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మిల్కా సింగ్ గ్రౌండ్ సవిపంలోని కెమెరాల్లో తెల్లవారుజామున 3.48 గంటలకు ఓ అనుమానాస్పద బైక్ కనిపించినట్లు సమాచారం. ఆ బైక్‌కు చోరీతో సంబంధం ఉందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. డాగ్ స్క్వాడ్ ఆధారంగా ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. రెజిమెంట్ ప్రహరీ సవిపంలో ఓ మ్యాగజైన్ కూడా లభించింది. ఇప్పటికే సుమారు 12 మంది అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. సిబ్బంది ప్రమేయం, సంఘవిద్రోహ శక్తుల కుట్ర తదితర కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగుతోంది. ఆయుధాల రికవరీతో పాటు భద్రతా వైఫల్యాలపై ఆర్మీ అధికారులు విచారణ జరుపుతున్నారు.

## కష్టాలు తీర్చడానికే నిరంతరం కృషి

(మొదటి పేజీ తరువాయి)

పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆరఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.



# రంగారెడ్డి

# 7న దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభలు

**విజయవంతం చెయ్యాలని కాషాపోగు జాన్ పిలుపు**

**దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం**

**దళిత జర్నలిస్టుల ఫోరం సంగారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక**

**అధ్యక్షుడిగా రామని అశోక్ ప్రధాన కార్యదర్శిగా నవీన్ ఎన్నిక**







సంగారెడ్డి, వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 02:

జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని దళిత జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాషాపోగు జాన్ అన్నారు. దళిత జర్నలిస్టులపై దాడులు, వేధింపులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాషాపోగు జాన్, రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా రామని అశోక్, ప్రధాన కార్యదర్శిగా నవీన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దశరథ్, రాజేందర్, తలారి నర్సింలు, సంజీవ్, మోహన్; కార్యదర్శులుగా ముక్కగల్ల యాదన్న, కందుకూరి క్రిష్ణ, రాహుల్ కుమార్, రాజు, గౌతమ్; కోశాధికారిగా సంపత్‌ను ఎన్నుకున్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వరిగుంతం శంకర్, దాసు, దానమ్మొళ్ల క్రిష్ణ, బమైసగళ్ల బుచ్చయ్య, సలహాదారులుగా ఎం. కిషన్ రావు, రాజు, కార్యవర్గ సభ్యులుగా మాణిక్యం, పోచయ్య, పరమేసుల క్రిష, రాములు నియమితులయ్యారు. మనూర్ మండలం అతిమెల్ పాఠశాలలో దళిత జర్నలిస్టు రాములుపై జరిగిన దాడిని నాయకులు ఖండించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,దళిత జర్నలిస్టులకు అంబేద్కర్ అభయహస్తం కింద రూ. 12 లక్షల ఆర్థిక సహాయం, ఇళ్ల స్థలాలు, ఉచిత బస్సు పాస్‌లు, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. నూతన జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ మాట్లాడుతూ.. జిల్లాలోని దళిత జర్నలిస్టులను సమన్వయం చేసుకుని వారి హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తామని తెలిపారు. అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేపడతామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, జర్నలిస్టులపై దాడులు, వేధింపులు, కౌంటర్ కేసులకు అడ్డుకట్ట పడే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, సీనియర్ జర్నలిస్టులు విలాస్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలు నెరవేరవరకు పోరాటం ఆగదు

**ఎమ్మెల్యే - పద్మారావు గౌడ్**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 02(వార్త వేదిక సూర్య)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలు నెరవేరవరకు పోరాటం ఆగదని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బిఆర్ఎస్ నాయకులు తీగుళ్ళ రామేహ్వ గౌడ్ వారసిగూడ చౌరస్తా నుండి చిలకలాగూడ గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల విఫలంలో నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికల ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చాలని మండిపడ్డారు. లేదంటే ఈ ఉద్యమం ఇలాగే కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజ, రాసూరి సునీత, లింగాని లక్ష్మీప్రసన్న శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్, సంజీవ్ ముదిరాజ్, టీఆర్టీ శేఖర్, చింతకింది మల్లేష్, జానకిరామ్, మస్తాన్ బాబా, పాక సాయి, జింకల మల్లేష్, శీలం సాయి, ఆంజనేయులు, కొండ కిషోర్, మర్పల్లి రవి, ఉండింటి సచిన్, వినోద్, గంగపుత్ర సాయి, బీబీ చారి, అమర్, బాన్స్వాడ ఇమ్రాన్, ముజాఫర్, యాదవ్, క్రాంతి, స్టాలిన్ కృష్ణవేణి, సుజాత, సుమలత, మానస, రేణుక, మంజుల, లత, సులోచన, సుమతి, నందిత, భవిత, సుమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కే.ఎస్. రత్నం జన్మదిన వేడుకలు

**- కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి తోకల శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :



చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కే.ఎస్. రత్నం జన్మదిన వేడుకలు బుధవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి కే.ఎస్. రత్నంను కలిసి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు,అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కే.ఎస్. రత్నంకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శంషాబాద్ మండల పరిషత్ రెండో సర్వసభ్య సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో రెండో సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఆయా శాఖల అధికారులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అంశాలపై సమీక్షించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రభు సాగర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల పంచాయతీ అధికారి రమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ మహిళలకు ప్రభుత్వం అండ



**- రాజేంద్రనగర్‌లో 95 మందికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం**

**- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :

మైనార్టీ మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకం ద్వారా రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన 95 మంది మహిళలకు ఆర్థిక సహాయం అందింది. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి మొత్తం 95 చెక్కులు మంజూరయ్యాయి. ఒక్కో మహిళకు రూ. 50 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మైనార్టీ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి మార్గాల్లో ముందుకు సాగాలని సూచించారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి కుటుంబాల అభివృద్ధికి తోడ్పాటు అందుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు పట్నం మహేందర్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, షాద్‌నగర్ ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మైనార్టీ మహిళా లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యం

**బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 02 (వార్త వేదిక సూర్య)

మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు గురువారం పార్సిగుట్టలోని మూన్ రాక్ బార్ వద్ద నుంచి ప్రారంభమై ఇంటింటికీ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ ప్రత్యేకంగా రూపొందించిన "కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలు – – 6 గ్యారంటీల కార్డులను" ప్రజలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంద జగన్ పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యంపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్





**- మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్ల సమస్యలపై పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆగ్రహం**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :

వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు బుధవారం సాయంత్రం మర్రిచెట్టు వద్ద మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో పరిష్కారం కాని ప్రజా సమస్యలపై పార్టీ నాయకులు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మణికొండ, నెక్నాంపూర్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఛార్జ్‌షీట్‌లో ప్రస్తావించారు. పుప్పలగూడ అంబేద్కర్ భవనం, శ్మశానవాటికకు వెళ్లే రహదారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బుల్కాపూర్ నాలా సమస్యతో పాటు నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనం వినియోగం, క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి సంబంధించిన నిధుల విడుదలపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

అదేవిధంగా ఆస్తిపన్ను పాత పద్ధతిని కొనసాగించడం, భూగర్భ జలాలు-- మురుగునీటి పారుదల పైప్‌లైన్ పనులకు అయిన ఖర్చుల వివరాలను వెల్లడించడం, రహదారుల విస్తరణ, రహదారుల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చడం వంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నెమలి నగర్ వాసులకు ఇంటి నంబర్లు కేటాయించాలని, చిత్రపురి కాలనీకి సంబంధించిన ఖాళీ స్థలాల దస్తావేజుల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. అలకాపూర్ టౌన్‌షిప్‌లో ప్రజా ప్రయోజన కార్యక్రమాల అమలుపై కూడా ఛార్జ్‌షీట్‌లో పలు అంశాలను పొందుపరిచారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## కమ్మదనం గురుకుల వసతి గృహంలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని కమ్మదనం గురుకుల వసతి గృహంలో ఇంటర్మీడియట్ చదు వుతున్న అశ్విని అనే విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. వసతి గృహంలోని గదిలో ఫ్యానుకు చున్నీతో ఉరివేసుకున్న స్థితిలో ఉన్న విద్యార్థినిని గమనించిన సిబ్బంది వెంటనే ఆమెను షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యార్థిని పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## బండి సంజయ్ కుటుంబ వేడుక ఏర్పాట్ల పరిశీలన

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శ్రవణ్ కుమార్తె విందు కార్యక్రమం అక్టోబర్ 6న జీఎంఆర్ అరేనాలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు బుక్కా వేణుగోపాల్ పరిశీలించారు. రాజేంద్రనగర్ నియోజక వర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులతో కలిసి వేదిక, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 106
గురువారం
03 సెప్టెంబర్ 2026





# నిస్వార్థ ప్రజాసేవకు ప్రతిరూపం జనసేనాని పవన్ కళ్యాణ్

**శ్యామల శివకుమార్**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 02(వార్త వేదిక సూర్య)
ప్రజా సేవే లక్ష్యంగా, యువతకు స్ఫూర్తిగా, నిస్వార్థ సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు బౌద్ధనగర్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల కోసం, సమాజం కోసం నిరంతరం పాటుపడుతూ కోట్లాది మంది అభిమానులకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ గారు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, విజయవంతంగా మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు మరింత బలపడాలని, ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు నిరంతరం కొనసాగాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు, శ్యామల శివకుమార్, శ్యామల ఆంజనేయులు, శ్యామల బాలకృష్ణ, కాశి రవి, పులి రాజు, చింతకింది రాజు, దిండిగళ్ళ శ్రీకాంత్, రామ్ చరణ్, ఎం. పాపయ్య, సంతోష్, అంగోట్ వెంకటేష్, ఒగ్గు శ్రీధర్, గబ్బెట రాజు, రాజు, దండే గణేష్, బౌద్ధనగర్, సికింద్రాబాద్‌తో పాటు బౌద్ధనగర్ పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బీపీ మండల్ లైబ్రరీ

సెప్టెంబర్ 02వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన బీపీ మండల్ లైబ్రరీ అండ్ స్టడీ హాల్ను రెవెన్యూ అదనపు కలెక్టర్ టి. వినోద్ కుమార్ ప్రారంభించారు. విద్యార్థులతో ముచ్చటించి తన చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని సూచించారు. ఏర్పాటుకు కృషి చేసిన సుతారి విజయ్ కుమార్, ముంత శివశంకర్ యాదవ్, గౌనికాడి రాములు, యాదవ్ తదితరులను అభినందించారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన.. మహా ధర్నా**

**- హామీలు ఎక్కడ? ప్రజలకు సమాధానం చెప్పాలి : రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లొళ్ల కార్తీక్ రెడ్డి**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం, మహా ధర్నా నిర్వహించారు. శంషాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని కొత్వాల్‌గూడ 119వ డివిజన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లొళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఎండగట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ మహా ధర్నాకు 118వ డివిజన్, 119వ డివిజన్, శంషాబాద్ మండలంతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**పవన్ కళ్యాణ్ పాలన ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి ప్రతి పక్ష పార్టీల నాయకులు జనసేన వైపు మొగ్గు**

**జనసేన పార్టీ తెలంగాణ లో బలపడుతుంది**

**జనసేన పార్టీ జాయిన్ కమిటీ సభ్యులు: ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 02 (వార్త వేదిక సూర్య) :
కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలని 5 వ ఫేస్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కుకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జనశ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలిపి, మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గోపాల్ నగర్ లో యూత్ ఫోర్స్ వారు నిర్వహించిన బైక్ ర్యాలీ లో పాల్గొని రక్త దాన శిబిరంని ప్రారంభించి జనసైనికుల సమక్షంలో కేక్ కట్ చేయించారు.

ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ జనసైనికులు, కళ్యాణ్ అభిమానులు కూకట్ పల్లి నియోజకవర్గంలో రాత్రి నుండి పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్నారని, జనసేన పార్టీ తెలంగాణ లో బలపడుతుందని, పవన్ కళ్యాణ్ పాలన ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి పాలక, ప్రతి పక్ష పార్టీల నుండి చోటా, బడా నాయకులు జనసేన పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నల్లగొండ



# కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై నల్గొండ బిఆర్ఎస్ పార్టీ సమర శంఖం

**జిల్లా పార్టీ కార్యాలయం నుండి వందలాది మందితో బైక్ ర్యాలీ**

**నేడు మొదటి రోజు 420 హామీల నల్లగొండ గడియారం సెంటర్లో నిరసన ఫ్లెక్సీ ప్రదర్శన..**

**వందలాది మందితో మానవహారం గా ఏర్పడి గడియారం సెంటర్లో ధర్నా..**

**ఆర్.టి.సి బస్సులో ఎక్కి... బాకీ కార్డులు పంచిన ఎం.ఎల్.సి ఏం సి కోటి రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి**

**నిరసన కార్యక్రమంలో స్వచ్ఛందంగా తరలివచ్చిన వందలాదిమంది కార్యకర్తలు నాయకులు అభిమానులు**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 2 (వార్తా వేదిక సూర్య )





కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై నల్గొండ లో బిఆర్ఎస్ ఆద్వర్యంలో సమర శంఖం పూరించారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి వందలాది మందితో బైక్ ర్యాలీ, మానవహారం గా ఏర్పడి గడియారం సెంటర్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..మోసపు మాటలతో, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనతో.. సామాన్య ప్రజలను, రైతులను, ఉద్యోగులను, కార్మికులను, యువతను, విద్యార్థులను మోసం చేసిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను దగా చేసిందని, రాష్ట్రంలో ప్రతిపక్షాల పట్ల నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తుందని. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా, మహిళలకు 2500 చొప్పున 82,500 బాకీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తులం బంగారం వృద్ధులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు 4000 చొప్పున 33 నెలకు 66000 బాకీ పడిందని, దివ్యాంగులకు 6000 చొప్పున 66000, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ 12,000 కోట్ల రూపాయల బాకీ, విద్యార్థినులకు స్కూటీలు బాకీ పడిందని, రైతు భరోసా 5 ఎకరాలకు 1,02000/-బాకీ, రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు రైతు కూలీలకు ఉపాధి హామీ సంవత్సరానికి 12000 చొప్పున రెండు సంవత్సరాలకు 24000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 1,32,000 బాకీ, విద్యా భరోసా కార్డ్ విద్యార్థులకు ఐదు లక్షలు బాకీ, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల చొప్పున రెండు సంవత్సరాలకు 24000 బాకీ.. ఇలా రాష్ట్రంలోని ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని చెప్పారు. వెయ్యి రోజులైనా ఈ హామీలు నెరవేర్చకపోవడంతో, నేటి నుండి ఎనిమిదో తారీకు వరకు ఆయా రోజులు ఆయా వర్గాలకు సంబంధించిన హామీలు ప్రభుత్వానికి గుర్తు చేస్తూ నిరసనలు తెలియజేస్తామని అన్నారు. రేపు నియోజకవర్గంలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల ముందు రైతు సదస్సులు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. అనంతరం శాసనమండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి తో కలిసి బాకీ కార్డులను వివిధ వర్గాల ప్రజలకు అందజేశారు. ఆర్టీసీ బస్సులో ఎక్కి ప్రయాణికులకు బాకీ కార్డులు అందజేశారు. స్వచ్ఛందంగా వందలాది మోటార్ బైక్ లతో తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో గడియారం సెంటర్ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,అభిమన్యు శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ లు వంగాల సహదేవరెడ్డి, ధోటి శ్రీనివాస్ సింగం రామ్మోహన్,మాజీ ఎంపీపీలు ఎస్కే కరీం పాషా, నార బోయిన బిక్షం, బొజ్జ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసిలు తండు సైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి.. నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ తిప్పర్తి కనగల్ నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు మారగొని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల అశోక్, కొండూరు ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్. మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాసరెడ్డి, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి దండంపెల్లి సత్తయ్య, పెరిక కరుణ్ జయరాజ్, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, తవిటి కృష్ణ, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, మహిళా నాయకులు మామిడి పద్మ, కొండ్రస్వరూప, కొప్పోలు విమలమ్మ, మర్రి రేణుక, నర్రా నిర్మల కంచర్ల విజయ రెడ్డి లతోపాటు పలువురు ముఖ్య నాయకులు సర్పంచులు, ఉపసర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, గ్రామ శాఖలు అనుబంధ శాఖలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు దాటిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదు

**ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న మోసాలను ఆధారాలతో సహా బయటపడతాం**

**బోయిన్‌పల్లిలోని స్థలాలను 22ఏ పరిధిలోకి తెచ్చి పేదలను కబ్జాదారులుగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారు**

**ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.5 లక్షలు బాకీ ఉంది**

**కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**




కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (వార్త వేదిక సూర్య) :
వంద రోజుల్లో అమలు చేస్తామంటూ 420 బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు దాటినా ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా వంచించిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. బుధవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దమ్ము ధైర్యం ఉంటే ఎవరు పనిచేశారో, ఎవరు చేయలేదో ప్రజల సమక్షంలోనే తేల్చుకుందామని కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు.

ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ప్రజలకు తిప్పలు తప్పడం లేదన్నారు. రూ.4 వేల పింఛను, ఒంటరి మహిళలకు నెలకు రూ.2,500, ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు, తులం బంగారం వంటి హామీలు ఏమయ్యాయని నిలదీశారు. గతంలో కేసీఆర్ పాలనలో కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రూ.5 భోజనం, ఆడబిడ్డలకు గౌరవంగా బతుకమ్మ చీరలు అందించామని, నేడు ఆ సంక్షేమాన్ని కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమంటూ ప్రచారం చేసుకుంటూ మరోవైపు వారి కుటుంబాలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. గత మూడేళ్లలో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.72 వేల వరకు బాకీ పడిందని, ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.5 లక్షలు బాకీ ఉందని పేర్కొంటూ ఈ వివరాలతో కూడిన 'బాకీ కార్డు'ను ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

తమ హయాంలో బోయిన్‌పల్లి అభివృద్ధికి రూ.150 కోట్లు ఖర్చు చేశామని, రూ.100 కోట్లతో తాగునీటి వ్యవస్థను పటిష్టం చేసి 20 వేల లీటర్ల ఉచిత నీరు అందిస్తే.. నేడు ప్రజలకు నీటి బిల్లులు పంపుతూ ముప్పుతిప్పలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 44 లక్షలతో అంబులెన్సులు సమకూరిస్తే తన ఫోటోలను తొలగించడం కాంగ్రెస్ చిల్లర రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. బోయిన్‌పల్లిలో మెజారిటీ స్థలాలను 22ఏ పరిధిలోకి తెచ్చి స్థానిక ప్రజలను, పేదలను కబ్జాదారులుగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న మోసాలను ఆధారాలతో సహా బయటపెడతామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోయిని పల్లి మాజీ కార్పొరేటర్ ముద్ధం నర్సింహ యాదవ్, యూత్ ప్రెసిడెంట్ కొమ్ముల ప్రవీణ్ ముదిరాజ్, హరినాథ్, ఇర్ఫాన్, మక్కాల నర్సింగ్ రావు, నరేందర్ గౌడ్, ఎజాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్



### రూ.40 కోట్లతో రోడ్డు పనులు

సెప్టెంబర్ 02వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

పెద్దమందడి రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యమైనా రూ.40 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ము వెంకటస్వామి మాట్లాడుతూ పనులు ప్రారంభమవుతున్నాయని తెలుసుకున్న దీ=ూ నాయకులు చిల్లర వేషాలు వేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగిస్తోందని, తమ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు.

### సియంఅర్ఎఫ్ చెక్కుల పంపిణీ అందజేత

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీకి సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డులు, అనంతరం నాగర్‌కర్నూల్ మండలం, పట్టణం మరియు తాడూరు మండలాలకు సంబంధించిన సియంఅర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసన సభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, సియంఅర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

#### ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన గౌరవ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ , కూచుకుళ్ల దామోదర్ రెడ్డి

ఈ సందర్భంగా వైఎస్సార్ అయన సేవలు నిరుపేదలకు రైతులకు, విద్యార్థులకు మహిళల సంక్షేమం కోసం చేసిన సేవలను మరువలేనివని స్మరించుకున్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అనాధ శవానికి అన్నం అంత్యక్రియలు

ఖమ్మం, (వార్తా వేదిక సూర్య )



ఖమ్మం జిఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ దగ్గర ఇటీవల నాలుగు రోజుల క్రితం గుర్తుతెలియని 35 సంవత్సరాల మహిళ రైలు నుండి జారిపడి మృతిచెందగా మధిర రైల్వే పోలీస్ ఔట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల రెడ్డి, ఆర్పిఎఫ్ సిబ్బంది మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరిచారు.

ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున గుర్తు తెలియని మృతదేహంగా భావించిన రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని దహన సంస్కారం చేయమని ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి ఇవ్వగా అన్నం ఫౌండేషన్ రైల్వే పోలీస్ సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని బల్లేపల్లి వైకుంఠ గ్రామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# సమరశీల ఉద్యమాలు నిర్మిస్తాం

### నల్గొండ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవన్ లో జరిగిన సదస్సులో హాజరైన ఎస్ఎఫ్ఐ ఆలిండియా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఐషి గోష్



నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 2 (వార్తా వేదిక సూర్య )

విద్యావ్యవస్థను ప్రైవేటీకరిస్తూ, ప్రశ్నించే విద్యార్థుల భవిష్యత్తును వ్యాపార సరుకుగా మారుస్తున్న పాలకుల నిరంకుశ విధానాలపై ఎస్ఎఫ్ఐ అఖిల భారత జాయింట్ సెక్రటరీ, జేఎన్‌యూ విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షురాలు ఐషీ ఘోష్ నిప్పులు చెరిగారు. నల్గొండలోని టిఎన్జీవోస్ హాల్లో బుధవారం జరిగిన 'జన్-జెడ్' భారీ బహిరంగ సభలో ఆమె ముఖ్య వక్తగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.కిరణ్ ,రాష్ట్ర గర్ల్ కన్వీనర్



ఎం.మమత ,జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు ఆకారపు నరేష్, కె.శంకర్ జిల్లా నాయకత్వం పాల్గొన్నారు.

హాలు కిటకిటలాడేలా తరలివచ్చిన విద్యార్థి, యువజన లోకంతో సభ మార్మోగగా- ఆద్యంతం అలవోకగా, స్ఫూర్తిదాయకంగా యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ జంతర్ మంతర్ వేదికగా సాగిన చారిత్రాత్మక విద్యార్థి ఉద్యమ విజయం కేవలం కొద్దిమందిది కాదని, స్వాతంత్ర్య సమరయోధుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని రోడ్లపైకి వచ్చిన ఈ తరం మొత్తానిదని ఐషీ ఘోష్ స్పష్టం చేశారు. అధికార పీఠాల్లో కూర్చున్న నిరంకుశ పాలకుల బలం కంటే- వీధుల్లో నిలబడిన ప్రజల ఐక్య శక్తే ఎల్లప్పుడూ మహత్తరమైనదని చరిత్ర నిరూపించింది' అని ఆమె ఉద్ఘాటించారు. 12 ఏళ్ల కడుపుకోత విద్యార్థులను పరాన్నజీవులుగా మార్చిన వ్యవస్థ ఢిల్లీ జంతర్ మంతర్ ఉద్యమం: ఆకస్మికంగా ఊడిపడలేదని, గత 12 ఏళ్లుగా ఈ దేశంలో పాలకుల వినాశకర విధానాల వల్ల కుమిలిపోతున్న యువత ఆక్రోశానికి అది ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు. మే 15 న సుప్రీంకోర్టు విచారణలో రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారు విద్యార్థులను 'రక్తపింజరులు', 'పరాన్నజీవులు' అని సంబోధించడాన్ని ఆమె తీవ్రంగా నిరసించారు. శ్రమజీవుల పిల్లలెవరూ పరాన్నజీవులుగా మారాలని కోరుకోలేదని, ఈ దళారీ వ్యవస్థే వారిని వీధుల్లోకి నెట్టిందని ఐషీ ఘోష్ దుయ్యబట్టారు.

**నీట్ పేపర్ లీకేజీలు,కన్నీళ్ల వ్యాపారం:**

2026 లో ఇప్పుడు జరుగుతున్న 'నీట్' ప్రశ్నాపత్రాల లీకేజీలు కొత్తవేమీ కావని, 2024లోనూ ఇదే జాతీయ పరీక్షల సంస్థ(ఎన్టీఏ) హయాంలో పేపర్లు లీకయ్యాయని ఆమె ధ్వజమెత్తారు. రోజుకు 10-12 గంటలు కష్టపడి, ఆటపాటలను త్యాగం చేసి చదువుకుంటున్న విద్యార్థుల జీవితాలతో ఎన్టీఏ ఆడుకుంటోందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ వ్యాపారులకు తాకట్టు పెడుతోందని ఆరోపించారు. 22 మంది విద్యార్థుల బలవన్మరణాలు పోటీ పరీక్షల కుంభకోణాలు, పేపర్ లీకేజీల వల్ల మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకున్న ఆ 22 మంది విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐషీ ఘోష్ నిలదీశారు. అవి ఆత్మహత్యలు కావు, పాలకుల అసంబద్ధ విధానాలు చేసిన దారుణమైన 'ఇన్‌స్టిట్యూషనల్ మర్డర్స్'(సంస్థాగత హత్యలు) అని ఆమె మండిపడ్డారు. గత 7 ఏళ్లలో దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో ఆవుల కొట్టాల్లో, గేదెల పాకల్లో ప్రభుత్వ బడులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఫ్లెక్సీలకు, విగ్రహాలకు, డీజే పార్టీలకు వందల కోట్లు తగలేసే పాలకులకు- దేశానికి వెన్నుముక లాంటి విద్యావ్యవస్థకు పైసా కేటాయించడానికి మనసు రావడం లేదని విమర్శించారు. జంతర్ మంతర్‌లో తనకు ఎదురైన ఒక యూపీ యువకుడి కథను ఐషీ ఘోష్ గుర్తు చేసుకున్నారు. డిగ్రీ పూర్తి చేసి, నాలుగేళ్లు పోటీ పరీక్షలు రాసినా ప్రశ్నాపత్రాల లీకేజీల దేశ యువశక్తిని ఇలా వీధుల్లో దిక్కులేని వారిగా మార్చడమేనా పాలకుల నవభారత వికాసం? అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 ఏళ్లవుతున్నా- ఈ దేశంలో విద్యార్థికి బ్రతకడం కంటే చావడం సులభంగా మారడం మన సామాజిక విఫలత్వానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ఢిల్లీలో 4 కిలోమీటర్ల మేర ఇంటర్నెట్ జామర్లు పెట్టిందని ఐషీ ఘోష్ వెల్లడించారు. అయినా విద్యార్థులు భయపడక, 5 కిలోమీటర్లు నడిచివెళ్లి వైఫై ఉన్న చోట నిరసన వీడియోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసి వచ్చి మరీ పోరాడారని- పాలకుల ఆంక్షలు ఈ తరం ఆక్రోశాన్ని ఆపలేవని రుజువు చేశారని అన్నారు. 21 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఢిల్లీ పోలీసులు తెల్లకాగితం మడతబెట్టినట్లు సివిల్ దుస్తుల్లో వచ్చి బలవంతంగా ఈడ్చుకెళ్లారని ఆమె నిరసించారుఒక్క సోనమ్ వాంగ్‌చుక్‌ను అరెస్టు చేయగలిగినా, ఆయన విప్లవాత్మక ఆలోచనలను ప్రభుత్వం ఆపలేకపోయిందని- ఆ ఒక్క ఘటన దేశవ్యాప్తంగా వేలాది జంతర్ మంతర్ ఉద్యమాలకు జన్మనిచ్చిందని పోలీసులు లాఠీ ఛార్జీలు చేస్తూ, బాష్పవాయు గోళాలు ప్రయోగిస్తున్న వేళ జంతర్ మంతర్‌లో విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలాపిస్తూ విద్యార్థులు జరిపిన 37 రోజుల సుదీర్ఘ పోరాట ధాటికి తలొగ్గి నాటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని కత్తి కంటే పెన్ను పదునైనదని, దానితోనే ఈ సమాజంలో విప్లవాత్మక మార్పు సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్,ముస్కురవిందర్ ,మారుపాక కిరణ్,ఆదిల్, నవదీప్ , జగదీష్,జగన్,వీరన్న,ప్రసన్న, యశ్వంత్ ,నిశ్వంత్ , వేణచారి ఆశ్వద్మిక తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



### సైబర్ సెల్ ఎస్సై గిరి మనోహర్ రెడ్డి

### ప్రతినెల మొదటి బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే 'సైబర్ జాగృతి దివాస్' కార్యక్రమం

### సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా సైబర్ సెల్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ సెల్ అధికారులు మరియు సిబ్బంది హాజరై వినాయక చవితి సందర్భంగా బి సైబర్ వైస్, సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించారు. సాంకేతికత ఎంతగా పెరుగుతోందో, అదే స్థాయిలో డిజిటల్ మోసాలు కూడా పెరుగుతున్నాయని అధికారులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం సమాజంలో ఎక్కువగా జరుగుతున్న పలు సైబర్ మోసాలపై సమగ్ర అవగాహన కల్పించారు

జాబ్ ఫ్రాడ్స్ ఉద్యోగ మోసాలు ఇంటి వద్ద నుంచే సులభంగా డబ్బు సంపాదించవచ్చుని, రేటింగ్స్ ఇస్తే పార్ట్ టైమ్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి పంపే వ్యాట్సాప్, టెలిగ్రామ్ మెసేజ్‌లను నమ్మవద్దని సూచించారు. లోన్ ఫ్రాడ్స్ రుణ మోసాలు అపరిచిత యాప్‌ల ద్వారా తక్షణమే లోన్లు ఇస్తామని ఆశచూపే నకిలీ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, అవి ఫోన్ డేటాను చోరీ చేసి బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడతాయని హెచ్చరించారు.

ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ పెట్టుబడి మోసాలు, తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని చెప్పే నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, క్రిప్టోకరెన్సీ స్కీమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంక్ వివరాలు, ఓటిపి మరియు వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని కోరారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా షఎఎవతీషతీఱఎవ.స్త్రశీజ.ఱఅ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సైబర్ సెల్ సిబ్బంది చిన్న , చిరంజీవి మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఖమ్మం, (వార్తా వేదిక సూర్య )





ఖమ్మం 57వ డివిజన్ వికలాంగుల కాలనీలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు తుడుం ఉత్తమ రాజ్, శివరాత్రి రమణ కుమార్, దండుగుల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ హెల్త్ డైరెక్టర్, జనసేన పార్టీ ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ గడాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మిరియాల రామకృష్ణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ Gen-Z ప్రత్యక్ష ప్రసారాన్ని నాయకులు, కార్యకర్తలు వీక్షించారు.

గడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతమవుతోందని, రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ సత్తా చూపిస్తుందని అన్నారు. మిరియాల రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గడాల శ్రీనివాసరావుని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర అధికారం ప్రతినిధి హాసీనా ఖమ్మం జిల్లా నాయకులు మిరియాలు జగన్ బండారు రామకృష్ణ బానోత్ దేవేందర్ తుమ్మపూడి గంగాధర్ అజమీరా బాలరాజు కొప్పుల నిర్మల విజలక్ష్మి హనుమత్ మౌనిక పిట్టల కళ్యాణ్ పుల్లారావు శీలం వంశీ బానోత్ హరి హనుమత్ సాయి రవి కిషోర్ పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 106
గురువారం
03 సెప్టెంబర్ 2026



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

### సైబర్ జాగృతి దివస్ సందర్భంగా జడ్చర్ల డిగ్రీ కళాశాలలో కార్యక్రమం

మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

సైబర్ జాగృతి దివస్ సందర్భంగా డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.జానకి, హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, ఓటీపీ, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా మోసాలు, నకిలీ ఉద్యోగ ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు.

సైబర్ నేరానికి గురైతే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూనే సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదాయంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నాల్గో స్థానం

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

ప్రయాణికులు, సరుకు రవాణా ద్వారా దేశంలో అత్యధిక ఆదాయం పొందుతున్న రైల్వేస్టేషన్ల జాబితాలో సికింద్రాబాద్ నాల్గో స్థానంలో నిలిచింది. ఏడాది కాలంలో రూ.1,276 కోట్లకుపైగా ఆదాయాన్ని అర్జించింది. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ అగ్రస్థానంలో ఉన్నది.

ఈ స్టేషన్ నుంచి రైల్వేకు సంవత్సరానికి రూ.3,337 కోట్లకుపైగా ఆదాయం సమకూరుతున్నది. పశ్చిమబెంగాల్‌లోని హౌరా రైల్వేస్టేషన్ రెండోస్థానంలో, చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్ మూడో స్థానంలో నిలిచాయి.

# ఆదివాసీ బిడ్డ ఉకే శిరీషాను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

బయ్యారం, సెప్టెంబర్ 2. (వార్త వేదిక సూర్య)



ఇటీవల హైదరాబాదులో దారుణ హత్యకు గురైన ఆదివాసి బిడ్డ ఉకే శిరీష కుటుంబానికి న్యాయం జరగాలని ఆమె ఆత్మకు శాంతి కలగాలని జగ్గుతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో ఉన్నత చదువులు చదువుకొని తన పేద కుటుంబానికి ఆసరాగా నిలబడి కన్న తల్లిదండ్రుల ఆశలను నెరవేరాలనే సంకల్పంతో హైదరాబాద్ లో నర్సుగా ఉద్యోగం చేస్తున్న శిరీషను హత్య చేయడం చాలా దారుణ ఘటన అన్నారు.ఈ హత్యకు కారణమైన నిందితులకు వెంటనే కఠినంగా శిక్షించి,శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వట్టం సావిత్రి,కంద్రాతి యాకేష్,ఈసం పావని,మక్కల దుర్గారావు,తేజవత్ రాఘవేంద్ర,తమ్మిశెట్టి రాందాస్,తునికిపాటి నాగేందర్,వాసం రమణయ్య,కారం ముత్తయ్య,ఆనంద్, నాగేష్,కృష్ణ,లోకేష్, సునీల్,వెంకటేష్, సిద్దు,పెద్దలు,మహిళలు చిన్నారులలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపో రాఖీ పండుగ ఆదాయం రెండు కోట్లు...

### వెల్లడించిన డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ.

సత్తుపల్లి సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య)

రాఖీ పర్వదిన సందర్భంగా సత్తుపల్లి డిపో ఆగస్టు 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు 2 కోట్ల 1 లక్ష 30 వేల 786 రూపాయలు ఆదాయం వచ్చినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ బుధవారం పత్రికలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు షెడ్యూల్ బస్సులతో పాటు అదనపు బస్సులను కూడా నడిపి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి వారి గమ్మేస్థానాలకుచేరవేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం 3,08,183 కిలోమీటర్లు బస్సులు తిరగగా 65.32 ఈపీకే,100 ఓ ఆర్ వచ్చినట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రతిరోజు ప్రయాణికుల రద్దీ కనుగుణంగా అదనపు బస్సులు నడపడం వలన అధిక ఆదాయం సమకూరినట్లు ఆయన వివరించారూ. రీజినల్ మేనేజర్ ఏ సరిరామ్ సూచనలతో ప్రతిరోజు తిరిగే వాహనాలకు అదనంగా వాహనాలు నడపడం జరిగింది అని అన్నారు. అదనపు కిలోమీటర్లు అదనపు బస్సులు నడపడానికి సహకరించిన సత్తుపల్లి టీం సభ్యులకు ప్రత్యేకంగా డి ఎం అభినందనలు తెలిపారు. గత సంవత్సరం రాఖీ తో పోలిస్తే ఈ రాఖీ పౌర్ణమి కి అదనంగా 10 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చిలువేరు సాహితి పాల్గొన్నారు.

# మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు



### ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌కు ఘన నివాళి: టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

మాజీ ముఖ్యమంత్రి, మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేపట్టిన కార్యక్రమాలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను, ప్రజా సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డీసీసీ కోశాధికారి రాజేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, వేముల కృష్ణయ్య, మీడియా సెల్ సీజే బెనహర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుల రాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శులు రాములు యాదవ్, ఎం.ఏ. కలీం, కార్పొరేటర్లు షబీర్, ఉమర్ కొత్వాల్ తదితర జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, డీసీసీ కమిటీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం.. క్రీడలతో ప్రతిభ



### విజయవంతంగా ముగిసిన మహబూబ్‌నగర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్--2026

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్--2026 పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. యోగాసన భారత్, తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, మహబూబ్‌నగర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు.

**ముఖ్య అతిథిగా ఏపి మిథున్ రెడ్డి...**

కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. నేటి ఆధునిక జీవనశైలిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో అవసరమని ఆయన అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి జిల్లా స్థాయి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యోగా సాధకులు, యువ క్రీడాకారులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ అద్భుతమైన ఆసన నైపుణ్యాలను ప్రదర్శించారు. క్రీడాకారుల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**విజేతలకు ప్రశంసా పత్రాలు..**

వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన




క్రీడాకారులకు ముఖ్య అతిథులు, నిర్వాహకులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు పద్మజా రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ నాటరాజ్, డి. హేమసుందర్ మూర్తి, జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్, ప్రధాన కార్యదర్శి కె. సాయి కుమార్, కోశాధికారి యు. సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఛాంపియన్‌షిప్‌ను విజయవంతం చేసిన క్రీడాకారులు, శిక్షకులు, నిర్వాహకులు, అసోసియేషన్ ప్రతినిధులకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి హామీ పనిదినాలు పెంచాలి



### పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్‌ను కోరిన గొంగోల్ల ఈశ్వర్

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శ సర్పంచులతో తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ భవనంలో ఎదీ-+ =ావీ + పథకం అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోగులాంబ గద్వాల జిల్లా సింగవరం-1 గ్రామ సర్పంచ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు గొంగోల్ల ఈశ్వర్ పాల్గొని గ్రామీణ ప్రాంత సమస్యలను పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా గొంగోల్ల ఈశ్వర్ మాట్లాడుతూ.. ఎదీ-+ =ావీ + పథకం అమలులో పలు లోపాలు ఉన్నాయని, ముఖ్యంగా సాంకేతిక సమస్యలు, సిబ్బంది కొరత, పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసే సిబ్బంది లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఈ కారణంగా తెలంగాణలో సగటు ఉపాధి హామీ పనిదినాల సంఖ్య దేశ సగటుతో పోలిస్తే తక్కువగా ఉందని, వెంటనే ఈ సమస్యలను పరిష్కరించి దేశ సగటు కంటే ఎక్కువ పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లోని పేదలకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మిషన్ భగీరథ నీరు సరఫరా కాని రోజుల్లో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రతి గ్రామంలో మినరల్ =ా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న సర్పంచుల గౌరవ వేతనాలను వెంటనే చెల్లించడంతో పాటు గౌరవ వేతనాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు విధులు నిర్వహించేందుకు అవసరమైన భవనాలను సంబంధిత పథకాల ద్వారా నిర్మించాలని కూడా కమిషనర్‌ను కోరారు. ఈ సమస్యలపై స్పందించిన పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, తెలంగాణను దేశంలోనే అత్యధిక ఉపాధి పనిదినాలు కల్పించే రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ప్రస్తావించిన ఇతర సమస్యలను కూడా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# మహబూబ్‌నగర్




# మహబూబ్‌నగర్ జిల్లాలో సెక్షన్--30 పోలీస్ యాక్ట్ అమలు..

### ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, బహిరంగ సభలు నిర్వహించరాదు: ఎస్పీ డి.జానకి..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 30, 2026 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు నవాబుపేట ఎస్సై వి. నరేందర్ తెలిపారు.

సెక్షన్--30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసనలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు.

నిబంధనలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాగే సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలను ప్రచారం చేసే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సభలు, సమావేశాలు, ర్యాలీలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకునే వారు సంబంధిత పోలీసు అధికారుల నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందాలని ఎస్సై సూచించారు.

జిల్లాలో శాంతిభద్రతలు, ప్రజా ప్రశాంతత పరిరక్షణకు ప్రజలంతా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డి.జానకి కోరారు.

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి..

### విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):





మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైతుల కరెంట్ కష్టాలను కేసీఆర్ ప్రభుత్వం తీర్చిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24 గంటల విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సక్రమంగా విద్యుత్ అందించడంలో విఫలమైందని, వ్యవసాయానికి ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

